

చిలమత్తూరులో కార్యకర్తలతో కరచాలనం చేస్తున్న నారా లోకేశ్



హిందూపురంలోని వాల్మీకి సర్కిల్‌లో టపాసులు పేల్చి స్వాగతం పలుకుతున్న నాయకులు

యువనేతకు ఘనస్వాగతం



మడకశిర శంఖారావం సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న అభ్యర్థి సునీల్‌కుమార్

పుట్టపర్తి, మార్చి 6: జిల్లా పర్యటనకు వచ్చిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌కు అడుగడుగునా ఘన స్వాగతం లభించింది. గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి బుధవారం సాయంత్రం 6.10కు పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయం ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. అక్కడ ఉమ్మడి జిల్లాకు చెందిన టీడీపీ, జనసేన నేతలు ఘనస్వాగతం పలికారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీకే పార్థసారథి, మాజీ మంత్రులు పరిటాల సునీత, పల్లె రఘునాథ రెడ్డి, ధర్మవరం, కదిరి నియోజకవర్గాల ఇన్‌చార్జిలు పరిటాల శ్రీరామ్, కందికుంట వెంకటప్రసాద్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ, మడకశిర అభ్యర్థి సునీల్ కుమార్, టీడీపీ నాయకులు సుబ్రహ్మణ్యం, పెనుకొండ వెంకటేశ్వరరావు, సామకోటి ఆదినారాయణ, కొల్లకుంట అంజినప్ప పాల్గొన్నారు. సభలకు జిల్లాలో ఏర్పాట్లు చేశారు.



సూగూరు ఆలయంలో స్వామిని దర్శించుకుంటున్న నారా లోకేశ్



నారా లోకేశ్‌కు స్వాగతం పలుకుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీకే పార్థసారథి

ముస్లిం ఉద్యోగులకు గంట మినహాయింపు

రంజాన్ నెలంతా వర్తింపు

కొత్తచెరువు, మార్చి 6: వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో పనిచేస్తున్న ముస్లిం ఉద్యోగులకు గంట ముందే విధుల నుంచి వెళ్లడానికి ప్రభుత్వం మినహాయింపు ఇచ్చినట్లు జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) మీనాక్షి బుధవారం ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ డైట్, విద్యాశాఖ కార్యాలయాలు, సమగ్రశిక్ష, పాఠశాలలు, కళాశాలలు, ఆదర్శ పాఠశాలల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి ఈ మినహాయింపు వర్తిస్తుందన్నారు. గంట ముందుగానే సాయంత్రం 4.30 గంటలకే వెళ్లవచ్చన్నారు. ఈనెల 11 నుంచి ఏప్రిల్ 10వ తేదీ వరకు ఈ మినహాయింపు ఉంటుందని డీఈఓ వెల్లడించారు.

లేపాక్షిలో నేటి నుంచి శివరాత్రి బ్రహ్మోత్సవాలు



లేపాక్షి, మార్చి 6: ప్రపంచ ప్రసిద్ధిగాంచిన శిల్పకళాక్షేత్రం లేపాక్షి దుర్గాపీరభద్రస్వామి ఆలయంలో గురువారం నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. గురువారం శ్రీ మహాగణపతి సుదర్శన హోమంతో ఏర్పాట్లు ప్రారంభిస్తారు. 7 నుంచి 12 గంటల వరకు సుదర్శన హోమం, సాయంత్రం 5 గంటలకు గ్రామోత్సవం, 7.30కు ధ్వజారోహణం, అంకురార్పణ కార్యక్రమాలు ఉంటాయని ఈఓ నరసింహమూర్తి తెలిపారు. దుర్గాపీరభద్రస్వాములకు ప్రత్యేక అలంకరణ, అభిషేకాలు, అర్చనలు నిర్వహిస్తామన్నారు.

రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల



పుట్టపర్తి, మార్చి 6: ఖరీఫ్‌లో వర్షాభావ పరిస్థితులు, అధిక వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల చేసింది. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ అరుణ్‌బాబు మెగా చెక్కు విడుదల చేశారు. జిల్లావ్యాప్తంగా 21 మండలాల పరిధిలోని 117005 మంది రైతులకు రూ.105 కోట్ల సొమ్ము రైతుల ఖాతాలకు జమ చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు పాల్గొన్నారు.

• దౌర్జన్యానికి పరాకాష్ట

టీడీపీ మద్దతు సర్పంచ్‌పై వైసీపీ మూకల దాడి

చెట్టును కొట్టొద్దనడమే నేరమా?



చింతచెట్టు కొమ్మలను నరికేసిన దృశ్యం

రొద్దం, మార్చి 6: వైసీపీ దౌర్జన్యాలకు ఇది పరాకాష్ట. పచ్చని చెట్టును కొట్టొద్దనడమే గ్రామ పంచాయతీ సర్పంచ్ నేరమైంది. చెట్టు కొట్టివేతను ఆపివేయమన్నందుకు మండలంలోని బీదానిపల్లికి చెందిన టీడీపీ మద్దతు సర్పంచ్ మంజునాథ్‌పై వైసీపీకి చెందిన 9 మంది మూకుమ్మడిగా బుధవారం దాడి చేశారు. గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు మోహన్, రామాంజనేయులు ఇళ్ల వద్ద గ్రామకంఠం భూమి ఉంది. ఆ భూమిని కబ్జా చేసేందుకు పథకం పన్నినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే గ్రామకంఠం భూమిలోని చింతచెట్టు తమ ఇళ్లకు అడ్డంగా ఉందంటూ కొట్టేయడానికి సిద్ధమయ్యారు. గ్రామ పంచాయతీ నుంచి కాకుండా అటవీ అధికారుల అనుమతితో బుధవారం ఉదయం కొట్టివేసే పనులకు ఉపక్రమించారు. చాలా కొమ్మలను మిషన్లతో కోసేశారు. సర్పంచ్ మంజునాథ్ అక్కడికెళ్లి చెట్టు నరికివేతను నిలుపుదల చేయాలని కోరారు. దీంతో సర్పంచ్‌పై గ్రామానికి చెందిన వైసీపీ వర్గీయులు ప్రభాకర్, రామాంజనేయులు, మోహన్, చలపతి, మంజుల, వెంకమ్మ, అరుణ, శేషప్ప, ఆనందప్ప దాడి చేశారు. టీడీపీ వర్గీయులు అక్కడికి చేరుకుని సర్పంచ్‌ను కాపాడారు. ఆయనను పెనుకొండలోని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. దాడిపై సర్పంచ్ మంజునాథ్.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాడిపై విచారించి, ఇరువర్గాలపై కేసులు నమోదు చేస్తామని ఎస్‌ఐ వలీబాషా తెలిపారు.

• దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలి

టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీకే పార్థసారథి



మంజునాథ్‌తో వివరాలు తెలుసుకుంటున్న బీకే

పెనుకొండ టౌన్: సర్పంచ్ మంజునాథ్‌పై దాడిచేసిన వారిపై కేసు నమోదు చేయాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీకే పార్థసారథి డిమాండ్ చేశారు. వైసీపీ దాడిలో గాయపడిన మంజునాథ్‌ను గురువారం పెనుకొండ ఆస్పత్రిలో ఆయన పరామర్శించారు. దాడిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బీకే మాట్లాడుతూ.. అధికార వైసీపీ చేసేవన్నీ అక్రమాలేననీ, పైగా ప్రశ్నించిన వారిపై దాడులు చేయడం దారుణమని మండిపడ్డారు. ప్రశాతంగా ఉన్న గ్రామాల్లో చిచ్చుపెట్టడం సరికాదన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు దాడులు ఆపాలనీ, లేనిపక్షంలో గట్టిగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

ప్రశ్నిస్తే దాడులు చేస్తారా?

అక్రమాలపై ప్రశ్నిస్తే దాడులు చేస్తారా అని టీడీపీ పెనుకొండ నియోజకవర్గ అభ్యర్థి సవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. పెనుకొండ ఆస్పత్రిలో సర్పంచ్ మంజునాథ్‌ను ఆమె పరామర్శించారు. ఆమె మాట్లాడుతూ.. గ్రామకంఠం భూమిలో చింతచెట్లను అక్రమంగా కొడుతుండడాన్ని ప్రశ్నించిన పాపానికి వైసీపీ అండతో సర్పంచ్‌ను కొట్టడం, అంతటితో ఆగకుండా చికిత్స కోసం ద్విచక్రవాహనంలో పెనుకొండకు వస్తుంటే కాపుకాసి మరీ దాడి చేయడం అధికార పార్టీ బరితెగింపునకు నిదర్శనం కాదా అని ప్రశ్నించారు. మంత్రి ఉషశ్రీ అండతో నియోజకవర్గంలో వైసీపీ మూకలు రెచ్చిపోతున్నాయన్నారు. దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయకపోతే ప్రైవేటు కేసులు పెడతామని ఆమె ఉద్ఘాటించారు.



సర్పంచ్‌ను పరామర్శిస్తున్న సవిత

శంఖారావం.. సర్వసన్నద్ధం

జిల్లాలో నేటి నుంచి నారా లోకేశ్ సభలు
హిందూపురానికి చేరుకున్న యువనేత
తొలిరోజు హిందూపురం, మడకశిర, పెనుకొండ నియోజకవర్గాల్లో పర్యటన
శుక్రవారం పుట్టపర్తి, కదిరిలో..
ఏర్పాట్లలో నేతలు, శ్రేణులు నిమగ్నం


హిందూపురం వద్ద సిద్ధమవుతున్న సభాస్థలి


పుట్టపర్తి ఎయిర్‌పోర్టులో నారా లోకేశ్‌తో టీడీపీ నేతలు

పుట్టపర్తి, మార్చి6(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేశ్ చేపట్టనున్న శంఖారావం యాత్రకు సర్వం సన్నద్ధమైంది. హిందూపురం నియోజకవర్గంలో గురువారం యాత్ర ప్రారంభం కానుంది. శంఖారావం సభల్లో పాల్గొనేందుకు బుధవారం సాయంత్రం నారా లోకేశ్ ప్రత్యేక విమానంలో పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకుని, హిందూపురానికి వెళ్లారు. ఆయనకు పుట్టపర్తి విమానాశ్రయంలో ఉమ్మడి జిల్లాకు చెందిన టీడీపీ, జనసేన నేతలు స్వాగతం పలికారు. గురువారం ఉదయం 10 గంటలకు హిందూపురం మండలం జీటీఎం లేఅవుట్ లోటస్ పబ్లిక్ పాఠశాల వద్ద శంఖారావం సభ ప్రారంభమై యువనేత నారా లోకేశ్ ప్రసంగిస్తారు. 11 గంలకు పార్టీ శ్రేణులతో ముఖాముఖిగా మాట్లాడతారు. అనంతరం మడకశిర, పెనుకొండ సభల్లో పాల్గొని రాత్రి 7.15 గంటలకు పుట్టపర్తికి చేరుకుని, అక్కడ బస చేస్తారు. శుక్రవారం పుట్టపర్తి, కదిరి నియోజకవర్గాల్లో శంఖారావం సభల్లో పాల్గొననున్నారు. ఇప్పటికే జిల్లాలో యువగళం ద్వారా లోకేశ్ ప్రజల్లోకి దూసుకు పోయారు. కదిరి, పుట్టపర్తి, పెనుకొండ, రాప్తాడు, ధర్మవరం నియోజక వర్గాల మీదుగా యువగళం పాదయాత్ర చేపట్టారు. జగన్ అరాచక పాలనపై విరుచుకుపడ్డారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. తాజాగా రెండు రోజులపాటు జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో శంఖారావం సభల్లో పాల్గొంటున్నారు. గురువారం హిందూపురం నుంచి ప్రారంభించి శుక్రవారం కదిరిలో ముగింపు చేయనున్నారు. సభలను విజయవంతం చేసేందుకు పెద్దసంఖ్యలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు హాజరుకానున్నారు.

పురంలో అల్లుడికి ఘనస్వాగతం

హిందూపురం: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ చేపట్టిన యాత్రలో భాగంగా బుధవారం రాత్రి తన మామ నందమూరి బాలకృష్ణ ప్రాతినిధ్యం వహిస్తున్న హిందూపురానికి చేరుకున్నారు. అత్తగారింటికి వచ్చిన అల్లుడి తరహాలో టీడీపీ, జనసేన నాయకులు.. నారా లోకేశ్‌కు స్వాగతం పలికారు. చిలమత్తూరు, లేపాక్షి మండలాల్లో యువనేతకు పూలహారాలు వేసి, హిందూపురం మండలం పూలకుంటలో రూరల్ మండల నాయకులు పెద్దఎత్తున స్వాగతం పలికారు. అక్కడి నుంచి పట్టణంలోకి ప్రవేశించగా శ్రీకంఠపురం సర్కిల్‌లో భారీఎత్తున జనం తరలిరాగా వారికి అభివాదం చేసి ముందుకు కదిలారు. సూగూరు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేశారు. గాంధీ సర్కిల్‌లో విగ్రహానికి పూలమాలలు వేయగా.. టీడీపీ పార్లమెంటు కోఆర్డినేటర్ చంద్రమోహన్ ఆధ్వర్యంలో భారీ గజమాలతో సత్కరించారు. అక్కడి నుంచి బయల్దేరి కొల్లకుంట ఇందిరమ్మ కాలనీ వద్ద ఏర్పాటు చేసిన శంఖారావం సభాప్రాంగణానికి చేరుకున్నారు. అక్కడే బస చేయనున్నారు.

అనంత జిల్లాలో శంఖారావం

అనంతపురం అర్బన్, మార్చి 6: నారాలోకేశ్ అనంత జిల్లాలో శంఖారావం కార్యక్రమ షెడ్యూల్ ఖరారైంది. ఈనెల 10న ఉరవకొండ, అనంతపురం అర్బన్, రాయదుర్గం నియోజకవర్గాల్లో శంఖా రావం ఉంటుంది. ఈనెల 11న కళ్యాణదుర్గం, శింగనమల, తాడిపత్రి, గుంతకల్లు నియోజకవర్గాల్లో శంఖారావం కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. దీంతో ఆయా నియోజకవర్గాల టీడీపీ ముఖ్యనాయకులు శంఖారావం నిర్వహణ ఏర్పాట్లు చేయడంలో నిమగ్నమయ్యారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

నారా భువనేశ్వరి భరోసా
అనంతలో డేరంగుల వెంకటమ్మ కుటుంబసభ్యులకు పరామర్శ


అనంతపురంలో నారా భువనేశ్వరి అభివాదం

అనంతపురం అర్బన్, మార్చి 6: చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక గుండెపోటుతో మృతి చెందిన టీడీపీ కార్యకర్తల కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని నారా భువనేశ్వరి భరోసానిచ్చారు. నిజం గెలవాలి నినాదంతో బుధవారం ఆమె జిల్లా పర్యటనకు వచ్చారు. స్థానిక అశోక్‌నగర్‌లో చంద్రబాబు అరెస్టును టీవీలో చూస్తూ గుండెపోటుతో మృతి చెందిన డేరంగుల వెంకటమ్మ ఇంటికి వెళ్లారు. వెంకటమ్మ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ పరంగా అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఇదివరకే పార్టీ తరఫున తమకు రూ.3 లక్షల చెక్కు అందించినట్లు బాధిత కుటుంబ సభ్యులు ఆమెకు తెలిపారు. అంతకు ముందు మరూరు టోల్ ప్లాజా వద్ద టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి, తెలుగు మహిళలు, టీడీపీ నాయకులు నారా భువనేశ్వరికి ఘన స్వాగతం పలికారు.

● జిల్లాలో నిజంగెలవాలి కార్యక్రమానికి వచ్చిన నారా భువనేశ్వరిని బుధవారం మధ్యాహ్నం భోజన విరామం సమయంలో కురుగుంట వద్ద మాజీ మంత్రి పరిటాల సునీత, శింగనమల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.


నారా భువనేశ్వరికి హారతి పడుతున్న తెలుగు మహిళలు


డేరంగుల వెంకటమ్మ కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ..

ప్రజాస్వామ్యంలో 'నిజం గెలవాలి'

గంజాయి, ఇసుక అక్రమ రవాణాకు కేరాఫ్ అడ్రస్‌గా ఆంధ్రా
రాష్ట్ర సచివాలయాన్ని తాకట్టు పెట్టడం సిగ్గుచేటు
పక్కరాష్ట్రాలకు వెళుతున్న పరిశ్రమలు
రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ
ప్రభుత్వంపై నారా భువనేశ్వరి విమర్శలు
మృతుల కుటుంబాలకు పరామర్శ

కళ్యాణదుర్గం, మార్చి 6: 'ప్రజాస్వామ్యంలో నిజం గెలవాలి. నిజమైన స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసేందుకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలి' అని నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టుతో మరణించిన వారి కుటుంబాలను బుధవారం ఆమె పరామర్శించారు. కళ్యాణదుర్గం మండలంలోని ఎం కొండాపురం గ్రామంలో బాధిత కుటుంబం నారాయణప్ప, ముదినాయనపల్లిలో తలారి శ్రీరాములు, మోరేపల్లి కొత్తూరులో పోతురాజు పాతన్న కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ. 3 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం 53 రోజుల పాటు చంద్రబాబునాయుడును అక్రమంగా జైల్లో పెట్టిందని విమర్శించారు. చంద్రబాబునాయుడు అరెస్టును తట్టుకోలేక రాష్ట్ర వ్యాప్తంగా 206 మంది చనిపోయారన్నారు. వారందరికీ మనో ధైర్యం ఇస్తూ, బాధిత కుటుంబాలకు భరోసానిస్తూ, నిజం గెలవాలి పేరుతో మీ ముందుకు వచ్చానన్నారు. చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు, ఆందోళనలు చేశారన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో తొలుత రూ. 3 వేల కోట్లు స్కామ్ చేశారని, ఆ తరువాత రూ. 327 కోట్లు మాత్రమేనని, చివరికి రూ.27 కోట్లు మాత్రమే స్కాం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొందన్నారు. అది కూడా కోర్టులో రుజువు చేయలేకపోయిందన్నారు. అప్పుడు అందరికీ మరోమారు చంద్రబాబునాయుడి నిజాయతీ, గొప్పదనం తెలిసిందన్నారు. 14 సంవత్సరాల పాటు సీఎంగా చంద్రబాబు పని చేశారని, ప్రజల సొమ్ము కోసం ఏనాడూ ఆశపడలేదన్నారు. రాష్ట్ర ప్రజల బాగు కోసమే రాత్రింబవళ్లు ఆలోచించారన్నారు. చంద్రబాబునాయుడు ఆంధ్రాను అభివృద్ధిలో అగ్ర స్థానంలో నిలపడానికి ప్రయత్నిస్తే ప్రస్తుత పాలకులు గంజాయి, ఇసుక అక్రమ రవాణా, అక్రమ మద్యానికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చారని విమర్శించారు. రాష్ట్ర సచివాలయాన్ని సైతం తాకట్టు పెట్టడం సిగ్గుచేటన్నారు. అప్పు తెచ్చిన సొమ్ము ఎక్కడికి పోతుందో ఎవరి ఖాతాలకు వెళుతుందో చెప్పలేని పరిస్థితి ఉందన్నారు. చంద్రబాబు నాయుడిపై నమ్మకంతో అమరావతికి 33 వేల ఎకరాల భూమిని రైతులు ఇచ్చారన్నారు. కానీ ఈరోజు రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ తయారైందన్నారు. పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోతున్నాయన్నారు. టీడీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెడుతున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపీ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అమిలినేని లక్ష్మీనారాయణ, అమిలినేని సురేంద్రబాబు తనయుడు అమిలినేని యశ్వంత్, మల్లికార్జున, గోళ్ల వెంకటేశులు, డీకే రామాంజనేయులు, సర్మస్ వలీ, పాపంపల్లి రామాంజనేయులు, వైపీ రమేష్, త్రివేణి లాల్ కృష్ణ, అనిల్ చౌదరి, సుధాకర్ నాయుడు, మహిళలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


దొడ్డి నారాయణప్ప కుటుంబానికి చెక్కు అందజేస్తున్న నారా భువనేశ్వరి


మోరేపల్లి కొత్తూరులో పోతురాజు పాతన్న కుటుంబానికి చెక్కు అందజేస్తూ..

బాబు గెలుపుతోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

కణేకల్లు: రాష్ట్రంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన చంద్రబాబునాయుడి గెలుపుతోనే సాధ్యమని ఆయన సతీమణి నారా భువనేశ్వరి పేర్కొన్నారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆమె మండలంలోని గోపులాపురం గ్రామంలో మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించారు. గ్రామానికి చెందిన తలారి వన్నూరప్ప చంద్రబాబు జైలుకు వెళ్లాడన్న వార్తను జీర్ణించుకోలేక చనిపోయాడు. ఆయన భార్య మంగమ్మతో పాటు కుటుంబ సభ్యులను నారా భువనేశ్వరి పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. వచ్చే ఎన్నికలు మన అందరికీ ఎంతో కీలకమైనవని ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేసి టీడీపీని అధికారంలోకి తీసుకురావాలని కోరా రు. కార్యక్రమంలో మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, టీడీపీ నాయకులు లాలెప్ప, ఆనంద్‌రాజ్, బాయినేని నవీన్, ఆది, బసవరాజు, హనుమంతరెడ్డి, షేక్‌ముజ్జు, బీటీ రమేష్, కురుబ నాగరాజు, చంద్రశేఖర్‌గుప్తా, వన్నారెడ్డి, కోళకుర్తి సుదర్శన్, చాంద్‌బాషా, మాబుసాబ్, జలంధర్‌రెడ్డి, జయశీలారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కణేకల్లు మండలం గోపులాపురంలో బాధిత కుటుంబీకురాలికి నారా భువనేశ్వరి పరామర్శ


వైద్య విలువలను మరువకండి


పతకంతో సెల్ఫీ


బంగారు పతకం అందిస్తున్న వీసీ




సాంస్కృతిక కార్యక్రమాల్లోని దృశ్యాలు


మాట్లాడుతున్న వీసీ


పాపతో ఆనందం..


ఆప్యాయంగా ముద్దు..

రోగులపట్ల చిన్న చూపొద్దు
మెడికోలకు వైఎస్సార్ హెల్త్ వర్సిటీ వీసీ బాబ్జీ సూచన
అట్టహాసంగా మెడికల్ కళాశాల 19వ స్నాతకోత్సవం

అనంతపురం టౌన్, మార్చి 6: 'వైద్యవృత్తి ఎంతో పవిత్రమైనది. తల్లి జన్మనిస్తే డాక్టర్ పునర్జన్మనిస్తారు. అలాంటి వృత్తిని చేయడం అదృష్టం. ఈవృత్తిలో పనిచేసేవారు విలువలు మరువకూడదు' అని వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ డాక్టర్ కొంకరబాబ్జీ మెడికోలకు సూచించారు. బుధవారం రాత్రి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో అనంత వైద్యకళాశాల 19వ స్నాతకోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈవేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కొంకర బాబ్జీ మాట్లాడుతూ ఎంబీబీఎస్ పూర్తి కాగానే అంతా అయిపోయినట్లు కాదని, మీరు ఇంకా సాధించాల్సింది ఎంతో ఉంద న్నారు. వైద్యవృత్తిలో సాంకేతికతకు ప్రాధాన్యం పెరిగిందని, అందుకే పరిశోధనల వైపు మెడికోలు దృష్టి సారించాలని కోరారు. ఉన్నతమైన కోర్సులు చదివి వైద్య రంగంలో రాణించాలన్నారు. రోగుల పట్ల మానవత్వంతో మెలగాలని, ప్రభుత్వ ఆస్పత్రులకు పేదరోగులే ఎక్కువగా వస్తుంటారని, వారితో గౌరవంగా మాట్లాడి వైద్యం అందిస్తే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందన్నారు. వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాణిక్యా లరావు మాట్లాడుతూ మీ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివించి ఉంటా రు, వారిని మరవ వద్దన్నారు. మరో అతిథి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎంత ఎత్తుకు ఎదిగినా మూలాలను మరచిపోకూడదన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాళ్లు నవీన్‌కుమార్, సుబ్రహ్మణ్యం, షారోన్‌సోనియా, గైనకాలజీ హెచ్‌ఓడీ డాక్టర్ షంషాద్‌బేగంతోపాటు పలువురు వైద్యులు, మెడికోలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వంద మందికి డాక్టర్ పట్టాలు

ఎంబీబీఎస్ నాలుగేళ్లు పూర్తిచేసుకున్న వందమంది ఎంబీబీఎస్ మెడికోలకు డాక్టర్ పట్టాలు అందజేశారు. 2018-19 విద్యాసంవత్సరంలో చేరి కోర్సు పూర్తి చేసుకున్న మెడికోలకు హెల్త్ యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ బాబ్జీ పట్టాలు అందజేశారు. స్నాతకోత్సవం సందర్భంగా సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి ఆవరణను రంగురంగుల విద్యుత్‌దీపాలతో అలంకరించారు. ఆ విద్యుత్ దీపాల వెలుగుల్లో తమ పిల్లలు డాక్టర్ పట్టా అందుకోవడం చూసిన తల్లిదండ్రులు, బంధువులు ఆనందంతో ఉప్పొంగిపోయారు.

ప్రకృతి వ్యవసాయం.. ఎడారి ప్రాంతాలకు వరం

ఈజిప్టు, యూరప్ ప్రతినిధి బృందం ప్రశంస

రొళ్ల, మార్చి 6: మండలంలోని రత్నగిరి గ్రామంలో ఈజిప్టు, యూరప్ ప్రతినిధి బృందాల సభ్యులు బుధవారం పర్యటించారు. కరవు ప్రాంతంగా గుర్తింపు పొందిన జిల్లాలోని ఈ ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు ద్వారా అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్ర మాలను పరిశీలించారు. ఈ నేలల్లో అద్భుతమైన ఫలితాలు వస్తాయని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తున్న ఎడారి ప్రాంతాలకు ఆంధ్రప్రదేశ్ ప్రకృతివ్యవసాయ టెక్నాలజీ ఎంతగానో దోహద పడుతుం దని అన్నారు. ఈ రెండు దేశాల ప్రతినిధులు వల్డర్‌లింక్ లూసీవాలెస్, మొల్లిసా, అమర్ సాహెబ్, జస్టిస్‌హనీ తదితరులు పర్యటించారు. ఈసందర్భంగా జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ లక్ష్మానాయక్ ప్రకృతి వ్యవసాయం విధి విధానాల గురించి విదేశీ బృందానికి వివరించారు.

నెలనెలా జీతాలివ్వండి

మస్టర్ పాయింట్ల మార్పు వద్దు
పారిశుధ్య కార్మికుల డిమాండ్
వైసీపీ ఇన్‌చార్జి కార్యాలయం వద్ద నిరసన

హిందూపురం అర్బన్, మార్చి 6: రెక్కాడితే కాని డొక్కాడని అభాగ్య జీవులు పారిశుధ్య కార్మి కులని, అలాంటి కార్మికులకు జీతాలు నెలా నెలా చెల్లించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఇందిరా పార్కు వద్ద నుంచి ర్యాలీగా వెళ్లి వైసీపీ ఇన్‌చార్జ్ దీపిక కార్యాలయం వద్ద బైటాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మునిసి పల్ పారిశుధ్య కార్మిక సంఘం కార్యదర్శి జగదీష్, సీఐటీయూ నాయకుడు సాంబశివ మాట్లాడుతూ... రోజంతా కష్టపడి పని చేస్తే ఇచ్చే చాలీ చాలని జీతాలతో కార్మికులు కుటుంబాలను నెట్టు కొస్తున్నారన్నారు. అలాంటి ఆప్కాస్ కార్మికులకు ఈ మునిసిపల్ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి రెండు నెలలుగా జీతాలు అందించలేదన్నారు. అలాగే కరోనా సమయంలో తీసుకున్న రోజువారీ కూలీ కార్మికులకు మూడు నెలలుగా జీతాలు చెల్లించలేదన్నారు. కార్మికులను వేధిస్తున్నారని ఆగ్రహించా రు. రాష్ట్రంలో అన్ని మునిసిపాలిటీలలో సక్రమంగా జీతాలు అందించారని, అవార్డులు పొందిన ఏ - గ్రేడ్ హిందూపురం మునిసిపాలిటీలో మాత్రం పారిశుధ్య కార్మికులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఈ ప్రభుత్వంలో నెలకొందని ఆగ్రహించారు. ప్రజల వద్ద నుంచి ముక్కు పిండి పన్నులు వసూలు చేస్తున్నారు కానీ, పట్టణంలోని అపరిశుభ్రతను తొలగిస్తున్న కార్మికులకు ఎందుకు సక్రమంగా జీతా లు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. దీంతో వారి జీవితాలు దుర్భరంగా మారాయన్నారు. అదే విధంగా హిందూపురంలో కార్మికులకు నాలు మస్టర్ పాయింట్‌లు ఉండేవని, ఇప్పుడు వాటిన 12 పాయింట్లు గా విభజించి వేధింపులకు పాల్పడుతున్నారన్నారు. ఈ విషయాలను వివరిస్తూ వైసీపీ ఇన్‌చార్జ్ దీపిక కార్యాలయం వద్ద నిరసనకు దిగారు. మీరు తెచ్చుకున్న కమిషనరే కదా మీరే సమస్య పరిష్కరించాలని బైటాయించారు. అయితే కమిషనర్ ఢిల్లీలో ఉన్నారని ఆయన రాగానే సమస్య పరిష్కరిస్తామని వైసీపీ నాయకులు హామీ ఇవ్వడంతో నాలుగు రోజుల పాటు నిరసనను వాయిదా వేస్తున్నట్లు కార్మిక నాయకులు తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

చిలమత్తూరు, మార్చి 6: మండలంలోని కందూరుపర్తి గ్రామానికి చెందిన మధువర్ధన్‌రెడ్డి (23) బుధవారం ఇంట్లో ఎవ్వరూ లేని సమ యంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ గంగాధర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కందూరుపర్తికి చెందిన నరసింహా రెడ్డి, వేదావతికు రెండో సంతానం మధువర్ధన్‌రెడ్డి. అతడు పదేళ్లుగా కర్ణాటక లోని కృష్ణాపురంలో తన తాత దగ్గరే ఉంటున్నాడు. కందూరుపర్తికి బుధవారం వచ్చి తన సొంతింట్లోనే ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇంట్లో ఉరికి వేలాడుతున్న అతడిని తల్లి గుర్తించింది. గ్రామస్థులు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి వెళ్లి విచారణ చేపట్టామని ఎస్ఐ తెలిపారు. అతడి ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలే దని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్ఐ తెలిపారు.



శంఖారావం సభ నిమిత్తం జిల్లాకు వచ్చిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేశ్‌కు జిల్లా కేంద్రంలోని ఎయిర్‌పోర్టులో సత్యసాయి చిత్రపటం, పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలుకుతున్న, మాజీమంత్రి పల్లె రఘునాథ రెడ్డి, ధర్మవరం, కదిరి నియోజకవర్గాల ఇన్‌చార్జిలు పరిటాల శ్రీరామ్, కందికుంట వెంకటప్రసాద్

శంఖారావాన్ని సక్సెస్ చేద్దాం: పల్లె



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కందికుంట వెంకటప్రసాద్

కొత్తచెరువు, మార్చి 6: మండల కేంద్రంలోని ధర్మవరం రహదారి పక్కన ఈ నెల 8వ తేదీ ఉదయం 9గంటలకు శంఖారావం బ హిరంగ సభ జరగనుందని, విజయవంతం చేయాలని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి నాయకులు, కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలోని శ్రీవిద్య కల్యాణమండపంలో బుధవారం ఆయన టీడీపీ శ్రేణులతో సమావేశమై మాట్లాడారు. టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన శంఖారావం సభను అందరం కలసికట్టుగా విజయవంతం చేసుకుందామన్నారు. ప్రతి గ్రామం నుంచి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. నారాలోకేశ్ పెనుకొండ నుంచి శుక్రవారం కొత్తచెరువు మండలంలోకి ప్రవేశిస్తారని, అక్కడ ఆయనకు ఘనస్వాగతం పలికి బైకు ర్యాలీతో సభాప్రాంగణానికి తీసుకురావడం జరుగుతుందని అన్నారు. కావున నియోజకవర్గంలోని ఆరు మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు.

సభాస్థలి పరిశీలన..

నారాలోకేశ్ చేపడుతున్న శంఖారావం బహిరంగసభా స్థలికి సంబంధించి ధర్మవరం రహదారి పక్కన ఉన్న వ్యవసాయ పొలాన్ని స్థానిక నాయకులతో కలిసి మాజీమంత్రి పల్లెరఘునాథరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులతో మాట్లాడుతూ వాహనాల పార్కింగ్, భోజన వసతి, వీఐపీల గ్యాలరీ, మీడియా గ్యాలరీ, సభకు తరలివచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లను పరిశీలించారు. సభా వేదిక ఏర్పాట్లపై లోకేశ్ బృందంతో చర్చించారు.

శంఖారావం సభకు తరలిరండి: కందికుంట

కదిరి: పట్టణంలో శుక్రవారం నిర్వహించే శంఖారావం సభకు తరలిరావాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కందికుంట వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు. పట్టణంలోని తన నివాసంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శంఖారావం సభను పట్టణానికి సమీపంలో ఉన్న పీవీఆర్ గ్రాండ్ లాడ్జి ఎదుట ఉన్న మైదానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. 8వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు సభ ప్రారంభమవుతుందన్నారు. టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ హాజరవుతున్నారని చెప్పారు. సభకు నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న టీడీపీ శ్రేణులు, మండల కన్వీనర్‌లు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, బూత్ కమిటీ కన్వీనర్‌లు హాజరుకావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో టీడీపీ మండల కన్వీనర్‌లు రెడ్డిశేఖర్, ముబారక్, కొండయ్య, పట్టణాధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, నాయకులు ప్రసాద్, హరి, అక్రమ్ హాఫీ ఎసాబ్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే అభివృద్ధి

● భవిష్యత్తు గ్యారెంటీలో పరిటాల జ్ఞాన

ధర్మవరం, మార్చి 6: రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే.. టీడీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ సతీమణి పరిటాల జ్ఞాన పేర్కొన్నారు. పట్టణంలోని 13వ వా ర్డులో బుధవారం ఆమె తెలుగు మహిళలు, టీడీపీ నాయకులతో కలిసి బాబుష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవవీధి, బ్రాహ్మణవీధి ప్రాంతాలలో పర్యటించారు. స్థానిక మహిళలు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ పథకాల వల్ల అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా మహిళలకు అనేక ప్రజయోజనాలు కలుగుతాయన్నారు. కుటుంబానికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పేరుతో స్కూలుకు వెళ్లే పిల్లలకు ఒక్కొక్కరికి రూ.15వేలు, 18 ఏళ్ల దాటిన ప్రతి మహిళకు రూ.1500 అందజేయనున్నట్లు వివరించారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు సీఎం కావాలని చెప్పారు. వచ్చే ఎన్నికలలో చంద్రబాబును సీఎంగా, పరిటాల శ్రీరామ్‌ను ఎమ్మెల్యేగా చేసుకుందామని పిలుపునిచ్చారు.

25వ వార్డులో భవిష్యత్తు గ్యారెంటీ..

అలాగే 25వవార్డులో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కమతం కాటమయ్య, పట్టణ అధ్యక్షుడు పరిశేసుధాకర్ తదితరులు పట్టణప్రచార కమిటీ ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఇంటింటికీ వెళ్లి సూపర్‌సిక్స్ పథకాల గురించి ప్రజలకు కరపత్రాలు పంచుతూ వివరించారు. కుటుంబంలో ఎవరెవరికీ ఏయే పథకాలు వర్తిస్తాయి. ఏ మేరకు లబ్ధి చేకూరుతుందో తెలియజేశారు. చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్రం బాగుపడుతుందన్నారు. ప్రతిఒక్కరూ వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు భీమనేని ప్రసాద్‌నాయుడు, శీలామూర్తి, గోసలశ్రీరాములు, గడ్డం సూరి, రామాంజనేయులు, రవి, పూజారి పోతలయ్య, చిరంజీవి, అమర్‌నాథ్, కృష్ణ, కరెంటు ఆది, బీరేశీన, మాదనసుబ్బయ్య, మాధవరెడ్డి, నాగేంద్ర, తొగట అనిల్, వాసుదేవ, ఉస్మాన్, వీరయ్య, బాబావలి తదితరులు పాల్గొన్నారు.



13వ వార్డులో భవిష్యత్తు గ్యారెంటీలో పాల్గొన్న పరిటాల జ్ఞాన



25వ వార్డులో కరపత్రాలు పంచుతున్న టీడీపీ నాయకులు

అర్హులైన ప్రతిఒక్కరినీ ఓటరుగా నమోదు చేయాలి: ఆర్డీఓ

పుట్టపర్తి రూరల్, మార్చి 6: అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయాలని ఆర్డీఓ భాగ్యరేఖ ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో బుధవారం ఆమె రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, బీఎల్వోలు, సూపర్వైజర్లతో ఓటరు నమోదుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయాలని ఆదేశించారు. 06-03-2024వ తేదీ నుంచి వచ్చే ఓటరు దరఖాస్తులను క్షుణ్ణంగా విచారణ చేయాలన్నారు. విచారణలో అర్హులైన వారిని ప్రతిఒక్కరినీ ఓటరుగా నమోదు చేయాలన్నారు. మీ.. పోలింగ్‌స్టేషన్ల పరిధిలో 85ఏళ్ల వయసుకు మించిన ఓటర్లు, దివ్యాంగ ఓటర్లు, నడవలేని వారి వివరాలను, మరణించిన వారి వివరాలను, డబుల్ ఎంట్రీలను గుర్తించాలన్నారు. ఇందులో నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్నవాటిని తొలగించా లన్నారు. కాన్ఫరెన్సులో డీఏఓ వెంకటస్వామి, నల్లమాడ తహసీల్దార్ నాగభూషణం, పుట్టపర్తి తహసీల్దార్ వేణుగోపాల్, సిబ్బంది తరుణ్‌తేజ, మనోజ్‌కుమార్‌రెడ్డి, రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని గెలిపించాలంటూ యశోదమ్మ ప్రచారం

కదిరి, మార్చి 6: వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కందికుంట వెంకటప్రసాద్ సతీమణి కందికుంట యశోదమ్మ ప్రజలను కోరారు. పట్టణంలోని 24వ వార్డులో ఆమె ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టీడీపీ విడుదల చేసిన మినీ మేనిఫెస్టో పథకాలు ప్రజలకు శాశ్వత ప్రయోజనం చేకూర్చుతాయన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు కలుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో 24 వార్డు కౌన్సిలర్ అల్పా ముస్తఫా, నాయకులు పర్వీనాబాను, మోపూరిశెట్టి చంద్రశేఖర్, డైమండ్ ఇర్ఫాన్, రొద్దం బషీర్, భాస్కర్, బాబ్‌జాన్, ఫారుఖ్, సీఎండీ ఇస్మాయిల్, ఖాదర్‌బాషా, ముక్తియార్, నాసిర్ అలి, మనోజ్, ఐటీడీపీ నాయకులు మన్సూర్, పీట్ల రమణమ్మ, గంగరత్నమ్మ, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.



24వ వార్డులో ప్రచారం చేస్తున్న కందికుంట యశోదమ్మ

వెంటనే ఒంటిపూట బడులు నిర్వహించాలి: ఎస్టీయూ

కొత్తచెరువు, మార్చి 6: ప్రస్తుతం ఎండలు మండిపోతుండడంతో విద్యార్థులు వడదెబ్బ బారిన పడే ప్రమాదం ఉందనీ, వెంటనే ఒంటిపూట బడులు నిర్వహించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్ రెడ్డి కోరారు. ఈ మేరకు బుధవారం స్థానిక డీఈఓ కార్యాలయంలో ఏడీ నాగరాజుకు సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. మార్చి 11వ తేదీ నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలు వెంటనే చేపట్టాలని కోరారు. ఇంగ్లిష్ స్కూల్ అసిస్టెంట్ల ఉద్యోగోన్నతి సమస్యను పరిష్కరించాలన్నారు. 1వ తరగతి ప్రవేశ వయసు 6 ప్లస్ కాకుండా 5 ప్లస్‌గానే ఉండేలా చూడాలన్నారు. ప్రవేశ వయసు పెంచితే అడ్మిషన్లు తగ్గిపోయే అవకాశం ఉందన్నారు. విద్యాసంవత్సరం ముగుస్తున్నా ప్రభుత్వం స్కూల్ గ్రాంట్ విడుదల చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే గ్రాంటు విడుదలయ్యేలా చూడాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు సుధాకర్, కార్యదర్శులు సంపత్ కుమార్, రవిచంద్ర, కొత్తచెరువు మండల అధ్యక్షుడు శివయ్య పాల్గొన్నారు.



విద్యాశాఖ ఏడీకి వినతిపత్రం ఇస్తున్న ఎస్టీయూ నాయకులు

తిమ్మమ్మ మర్రిమానుకు ప్రత్యేక బస్సులు

కదిరిఅర్బన్, మార్చి 6: మహాశివారాత్రి సందర్భంగా నంబులపూలకుంట మండలంలోని తిమ్మమ్మ మర్రిమాను ప్రాంతానికి కదిరినుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు డిపో మేనేజర్ మైనొద్దీన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8,9వ తేదీల్లో డిపో నుంచి ప్రతి 30నిమిషాలు ఒక బస్సు చొప్పున పది ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కదిరి బస్టాండ్, జీవిమాను సర్కిల్, రెక్కమాను, కొక్కంటి క్రాస్ వద్ద ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి, ప్రయాణికులకు వసతి కల్పించనున్నట్లు తెలిపారు. ఉమ్మడి చిత్తూరుజిల్లా నుంచి వచ్చే ప్రయాణికులకు మొలకలచెరువునుంచి కొక్కంటి క్రాస్ మీదుగా మూడు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు పేర్కొన్నారు. ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

ఓబుళదేవరచెరువు, మార్చి 6: మండలకేంద్రంలోని వశిష్ట ఇంగ్లిష మీడియం పాఠశాలలో పలువురు విద్యార్థులకు ఎంఈఓ రమణ బుధవారం ప్రోత్సాహక బహుమతులు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణించినప్పుడే అనుకున్న లక్ష్యం నెరవేరుతుందన్నారు. తర్వాత విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కరెస్పాండెంట్ పిట్టా శివశంకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

10న నిరుద్యోగుల సమస్యలపై సమావేశం

కదిరి, మార్చి 6 : నిరుద్యోగుల సమస్యలపై చర్చించడానికి పట్టణంలోని వాల్మీకి పాఠశాలలో గల ఆడిటోరియంలో ఈ నెల 10వ తేదీన నిరుద్యోగులతో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు నిరుద్యోగుల సంఘం నాయకులు షేక్ జంషీర్ బాషా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కందికుంట వెంకటప్రసాద్, నాయకుడు పవన్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొంటారని చెప్పారు. నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఉద్యోగాలు రాక అనేక మంది ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వీటిపై చర్చించే ఈ సమావేశానికి నిరుద్యోగులు తరలి రావాలని ఆయన కోరారు.

పలువురిపై కేసు నమోదు

బత్తలపల్లి, మార్చి 6: మండలకేంద్రంలో ఈ నెల 4వ తేదీన మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ వర్గీయుల మధ్య ఘర్షణ జరిగిందని, ఆ ఘటనపై శ్రీరామ్ వర్గీయుడు ప్రశాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాజీ ఎమ్మెల్యే వర్గీయులు 14 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. లక్ష్మీనారాయణ, జయక్రిష్ణ, రామాంజనేయులు, బాషా, ఈశ్వరయ్య, మోక్షజ్ఞ, చంద్రమోహన్, తారక్, నాగేంద్ర, దేవేంద్రరెడ్డి, లోకేష్, భాస్కర్, రవి, ప్రతాప్‌పై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

ఘనంగా సరస్వతి పూజ

ఓబుళదేవరచెరువు, మార్చి 6: మండలంలోని గౌనిపల్లి జిల్లాపరిషత్ పాఠశాలలో బుధవారం 10వతరగతి విద్యార్థులు సరస్వతీ పూజను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న సరస్వతి విగ్రహాన్ని పూజారి పంచరత్న సురేష్ శర్మ ప్రత్యేకాలంకరణ చేసి పూజలు జరిపారు. అనంతరం విద్యార్థులు పరీక్ష సమయంలో పాటించాల్సిన నిబంధనల గురించి ప్రధానోపాధ్యాయుడు మహమ్మద్‌ఇలియాజ్ వివరించారు. విద్యార్థులు బాగా చదివి, మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సరస్వతీపూజలో పాల్గొన్న ఉపాధ్యాయులు

చుక్కల భూముల సమస్యలను పరిష్కరించాలి

● ముదిగుబ్బలో సీపీఐ నిరసన

● తహసీల్దార్ కార్యాలయానికి తాళం

ముదిగుబ్బ, మార్చి6: చుక్కల భూముల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలో బుధవారం సీపీఐ నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా తొలుత అంబేడ్కర్ సర్కిల్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి తాళం వేసి నిరసన చేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. విస్తీర్ణం పరంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే.. అతిపెద్దదైన ముదిగుబ్బ మండలంలో దాదాపు వేల సంఖ్యలో చుక్కల భూములు ఉన్నాయన్నారు. ఆ భూములు రిజిస్ట్రేషన్ కావడం లేదని, వీటి వలన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. చుక్కల భూములపై అనేక సార్లు సంబంధితాధికారులకు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లామని, ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోయారు. ఇప్పటికైనా స్పందించి చుక్కల భుములు రిజిస్ట్రేషన్ అయ్యే విధంగా చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి మధు, జిల్లా కార్యవర్గ సభ్యుడు బిల్లుకుళ్లాయప్ప, మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు, నాయకులు కిష్టయ్య, అమర్‌నాథ్, డాబాకిష్ట, చిన్నప్ప, టీడీపీ నాయకులు అమరచెన్నకేశవ, ఉత్తమనాయుడు, గడ్డంమోహన్ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయానికి తాళం వేస్తున్న సీపీఐ నాయకులు

తెగిపడిన విద్యుత్తు వైరు

● తప్పిన ప్రమాదం

నంబులపూలకుంట, మార్చి 6: మండలకేంద్రానికి సమీపంలోని కొత్తరోడ్డు వద్ద గల నాలుగురోడ్ల కూడలిలో బుధవారం 11 కేవీ విద్యుత్ వైరు తెగిపడింది. వ్యవసాయ బోర్లకు ఏర్పాటు చేసిన విద్యుత్ వైరు నాలుగురోడ్ల కూడలి వద్ద.. జన సంచారం అధికంగా ఉన్న ప్రాంతంలో ఒక్కసారిగి తెగిపోయి కిందపడింది. ఆ సమయంలో ఎవరూ రోడ్డుపై లేరు. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది. రాయచోటినుంచి కదిరికి ఆర్టీసీ బస్సు వెళ్లిన వెంటనే వైరు తెగి పడింది. కొద్దిగా ఆలస్యం అయి ఉంటే పెద్ద ప్రమాదం జరిగి ఉండేదని స్థానికులు తెలిపారు. వైరు తెగిపడడంతో కూడలిలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. సమాచారం తెలుసుకున్న ట్రాన్స్ కో సిబ్బంది వచ్చి వెంటనే మరమ్మతులు చేసి.. వాహనాల రాకపోకలను కొనసాగించారు.



రోడ్డుపై తెగిపడిన 11కేవీ విద్యుత్‌వైరు

ఓటరు జాబితాలో అవకతవకలపై చర్యలు తీసుకోండి

ధర్మవరం, మార్చి 6: నియోజకవర్గంలోని ఓటరు జాబితాలో ఉన్న అవకతవకలపై చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ వెంకటశివారెడ్డికి బీజేపీ నాయకులు ఫిర్యాదు చేశారు. నాయకులు రాప్తాటి రాము, నబీ రసూల్, నారాయణస్వామి యాదవ్ తదితరులు మాజీ ఎమ్మెల్యేగోనుగుంట్ల సూర్యనారాయణ ఆదేశాల మేరకు ఓటరు జాబితాలో ఉన్న అవకతవకలపై ఆధారాలతో పాటు బుధవారం ఆర్డీఓకు అందజేశారు. ముఖ్యంగా ధర్మవరం పట్టణంతోపాటు బత్తలపల్లి మండలం అప్రాచెరువు గ్రామంలో ఉన్నడబుల్ ఎంట్రీలపై ఫిర్యాదు చేశామని, తక్షణమే డబుల్ ఎంట్రీలను పరిశీలించి, వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్డీఓను కోరినట్లు వారు పేర్కొన్నారు.



ఆర్డీఓకు ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నాయకులు

మహాగర్జనకు తరలిరండి

ధర్మవరం, మార్చి 6: వికలాంగుల డిమాండ్ల సాధన కోసం ఈనెల 9వ తేదీన అమరావతిలో వికలాంగుల మహాగర్జన జరగనుందని, ప్రతిఒక్కరూ తరలిరావాలని మహాజన సోసలిస్టు పార్టీ ధర్మవరం పట్టణ ఇన్‌చార్జి బూదెప్ప పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం స్థానిక జగ్జీవన్‌రాం విగ్రహం ఎదుట పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందిందన్నారు. ప్రధానంగా వికలాంగులకు పింఛన్ రూ.6 వేలు ఇవ్వాలని, ప్రతి వికలాంగులకు వివాహంతో సంబంధం లేకుండా అంత్యోదయకార్డులు ఇవ్వాలని, పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమోషన్‌తో రిజర్వేషన్ కల్పించి ప్రభుత్వ అలవెన్స్ రూ.6వేలు పెంచాలని తదితర డిమాండ్లపై ఈ మహాగర్జన నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందక్రిష్ణమాదిగ హాజరవుతారన్నారు. కార్యక్రమంలో ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు అయ్యప్పరెడ్డి, బాషా, నారాయణమ్మ, రామాంజనేయులు, గజ్జల రామాంజనేయులు, సాకే చెన్నమ్మ, పూజారి పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

గ్యాస్ సిలిండర్‌పై అదనపు చార్జీలు వసూలు చేస్తే చర్యలు : జేసీ

పుట్టపర్తి, మార్చి 6: వంట గ్యాస్ సిలిండర్ ధరను వినియోగదారుల నుంచి బిల్లులో ఉన్న మొత్తం కంటే అదనంగా వసూలు చేస్తే చర్యలు తప్పవంటూ జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ హెచ్చరించారు. జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లో బుధవారం ఆయన జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి వంశీకృష్ణ రెడ్డితో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్యాస్ ఏజెన్సీ యజమానులు, డెలివరీబాయ్స్ కొంతమంది గోడౌన్ నుంచి డెలివరీ పాయింట్ దూరంగా ఉందన్న కారణాలతో అదనంగా వినియోగదారులనుంచి రూ.50నుంచి రూ.100దాకా వసూలు చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాలశాఖ అధికారులను ఆదేశించారు. అలాగే జిల్లాలోని అన్ని కంపెనీలకు చెందిన గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లకు సూచించారు. సమావేశంలో గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు, సేల్స్ ఆఫీసర్లు, డీటీలు తదితరులు పాల్గొన్నారు.

పీఎం విశ్వకర్మ యోజనపై అవగాహన సదస్సు

పుట్టపర్తి, మార్చి 6 : ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీఏ పీడీ నరసయ్య సూచించారు. పట్టణంలోని ఆర్వీ జానకిరామయ్య కల్యాణమండపంలో బుధవారం ఆయన పీఎం విశ్వకర్మ యోజనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కులాలతో సంబంధం లేకుండా.. ఆయా వృత్తులవారిని గుర్తించి నైపుణ్యాలను అభివృద్ధి చే సి వారికి ఆర్థికంగా చే యూతనివ్వడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. బడుగు బలహీన వర్గాల వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేవలం 5శాతం వడ్డీతో రూ. 3లక్షల దాకా రుణసదుపాయం ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ వీరయ్య, పరిశ్రమలశాఖ మేనేజర్ చాంద్ బాషా, ఎల్‌జీఎం రమణకుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు జీఎం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులపై శిక్షణ తరగతులు

ధర్మవరం, మార్చి 6: ఎన్నికల నిర్వహణలో అధికారులదే కీలక పాత్ర అని ఆర్డీఓ వెంకటశివారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయ సమావేశపు భవనంలో బుధవారం ఆయన ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాల తహసీల్దార్లు, నియోజకవర్గ సెక్టార్ అధికారులకు, పోలీసు అధికారులకు, బీఎల్వోలకు, సూపర్‌వైజర్లకు ఎన్నికల విధులపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. రాబోవు ఎన్నికల్లో అధికారులు, సిబ్బంది బాధ్యతతో విధులు నిర్వర్తించాలన్నారు. అప్పుడే ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతాయన్నారు. పోలింగ్ బూత్‌లలో ఉండాల్సిన సౌకర్యాలపై వివరించారు. అదేవిధంగా ఈవీఎం , కంప్యూటర్ యూనిట్, బ్యాలెట్ యూనిట్‌ల పనితీరుపై అవగాహన కల్పించారు. పోలింగ్ బూత్‌ల వద్ద ఏవైనా సమస్యలుంటే ఇప్పుడే పరిష్కరించాలన్నారు. ఎక్కడ ఎలాంటి తప్పులకు తావివ్వరాదని సూచించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రాంకుమార్, తహసీల్దార్ రమేష్, అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి: మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సెక్టార్ అధికారులు సూపర్‌వైజర్లు, బీఎల్వోలు, పోలీస్ అధికారులకు ఈవీఎంల పనితీరుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ వెంకట శివారెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో ఎన్నికల సిబ్బందికి ఈవీఎంలను ఏవిధంగా ఉపయోగించాలి అనే విషయంపై అవగాహన కల్పించారు. వీవీప్యాట్, ఈవీఎం మిషన్ ఏ విధంగా పని చేస్తాయి అనేదానిపై వివరించారు. కార్యక్రమంలో బత్తలపల్లి, తాడిమర్రి తహసీల్దార్‌లు శివశంకర్‌నాయక్,నజ్మాబాను, ఎంపీడీఓ నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్డీఓ వెంకటశివారెడ్డి

నీటి వృథాను అరికట్టిన అధికారులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

గోరంట్ల, మార్చి 6: పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల వద్ద ఉన్న పంచాయతీ వాటర్ సిస్టన్ నుంచి నీరు వృథా కాకుండా అధికారులు బుధవారం అరికట్టారు. సిస్టన్‌కు ఏర్పాటు చేసిన కొళాయిలు మరమ్మతులకు నోచుకోకపోవడంతో నిత్యం సిస్టన్ నుంచి నీరు పొంగి పొర్లుతుండేది. కొళాయిలు ఏర్పాటు చేస్తే స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై 'రెండునెలలుగా నీటి వృథా' అనే శీర్షికతో బుధవారం ఆంధ్రజ్యోతిలో వార్తా కథనం ప్రచురితమైన విషయం విదితమే. దీనిపై స్పందించిన పంచాయతీ కార్యనిర్వాహణాధికారి బాబురావు పంచాయతీని సిబ్బందిని పంపారు. వాటర్ వర్క్స్ విభాగానికి చెందిన ఆదినారాయణ పైపులైన్‌కు గేట్‌వాల్ బిగించి, నీరు సిస్టన్‌లోకి సరఫరా కాకుండా నిలిపివేశారు. అదేవిధంగా కొళాయి పైపులు సిమెంట్ కాంక్రీట్ బెడ్డింగ్‌లో వేశారన్నారు. ఇప్పుడు కాంక్రీట్ తొలగించి కొత్త కొళాయిలు వేయాల్సి ఉందన్నారు. ఈవిషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వారి ఆదేశం మేరకు పనిచేస్తామని తెలిపారు.

ఈవీఎంలపై అవగాహన

పెనుకొండ టౌన్, మార్చి 6 : రానున్న ఎన్నికల దృష్ట్యా ఈవీఎంలపై సబ్ కలెక్టర్ అపూర్వభరత్ అవగాహన కల్పించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో గురువారం అన్ని పార్టీల నాయకులతో సమావేశమయ్యారు. ఈవీఎంలో బ్యాలెట్‌యూనిట్, కంట్రోల్ యూనిట్, బీవీప్యాడ్‌లపై ఆయన వివరించారు.



అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిద్దాం : సవిత


అంబేడ్కర్ విగ్రహావిష్కరణ సభలో ప్రసంగిస్తున్న సవిత

చిన్నమంతూరులో విగ్రహావిష్కరణ

రొద్దం, మార్చి 6 : సమాజంలో పౌహక్కులు సంపూర్ణంగా పొందేందుకు అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిద్దామని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సవిత పేర్కొన్నారు. మండల పరిధిలోని చిన్నమంతూరు ఎస్సీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని సవిత బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తన తండ్రి దివంగత మాజీ మంత్రి రామచంద్రారెడ్డి జ్ఞాపకార్థం అంబేడ్కర్ విగ్రహాన్ని బహూకరించినట్లు తెలిపారు. అంబేడ్కర్ దూరదృష్టితో న్యాయవ్యవస్థ, పోలీస్ వ్యవస్థతో పౌరుల హక్కులకు భంగం కలుగ కుండా రాజ్యాంగాన్ని రచించారని కొనియాడారు. అంబేడ్కర్ అడుగు జాడల్లో నడుస్తూ ఆయన ఆశయ సాధనకు శక్తివంచనలేకుండా కృషిచేస్తానని ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలో దుష్టశక్తుల పాలనకు చరమగీతం పాడేందుకు కృషిచేయాలన్నారు. గ్రామాల్లో ఎవరు కోరినా అంబేడ్కర్ విగ్రహాన్ని బహూకరించేందుకు సవిత కృషిచేస్తారని టీడీపీ నాయకుడు మాధవనాయుడు తెలిపారు.

సవితకు ఘనస్వాగతం: అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు వెళ్లిన సవితకు చిన్నమంతూరు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. టీడీపీ స్థానిక నాయకులు ఎర్రిస్వామి, పవన్‌కుమార్, వాణి, రామాంజనేయులు, వెంకటేశులు గజమాలతో సత్కరించారు. విగ్రహావిష్కరణ అనంతరం అన్నదానం నిర్వహించారు. టీడీపీ నాయకులు మాధవనాయుడు, టైలర్ ఆంజనేయులు, నరసింహులు, మాజీ జడ్పీటీసీ వెంకటరమణ, త్రివేంద్ర, నరేంద్ర, కొట్టాల శ్రీనాథ్‌చౌదరి, వెంకటేశులు, తిరుపాల్ నాయుడు, నాగరాజు, రమణ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల నాయకుల సన్మానం

పెనుకొండ టౌన్ : గోరంట్ల మండలం మల్లాపల్లి, మలసముద్రం, మడిగేపల్లి తదితర పంచాయతీలకు చెందిన టీడీపీ, జనసేన పార్టీ నాయకులు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితను గురువారం ఘనంగా సన్మానించారు. స్థానిక కార్యాలయంలో గజమాలతో సత్కరించారు.

బీకేను కలిసిన సవిత

పెనుకొండ, మార్చి 6: టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సవిత ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బీకే పార్థసారథిని కలిశారు. తనకు సంపూర్ణ మద్దతు పలికి తన విజయానికి కృషిచేయాలని కోరారు. ఆమె బుధవారం సాయంత్రం పెనుకొండలోని బీకే కార్యాలయానికి వెళ్లి వచ్చే ఎన్నికల్లో తనకు మద్దతు తెలపాలని, తన విజయానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. త్వరలోనే దీనిపై నియోజకవర్గస్థాయి సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిసింది.

శివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయండి

పెనుకొండ, మార్చి 6 : పట్టణంలోని బోగసముద్రం చెరువులో కొలువైన మహాధ్యాన యోగేశ్వర మూర్తి వద్ద శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించే వేడుకల్లో ప్రజలందరూ పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బోగసముద్రం, జలవనపరిరక్ష సభ్యులు కోరారు. వేడుకలకు సంబంధించిన బ్రోచర్లను బుధవారం వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోగసముద్రం చెరువులో మహాశివుడి విగ్రహం వద్ద గురువారం నుంచి మూడు రోజుల పాటు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు పాపానాయుడు, రమేష్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

శంఖారావం సభకు తరలిరండి

రొళ్ల, మార్చి 6: తెలుగుదేశం పార్టీ యువనేత నారాలోకేశ్ గురువారం మధ్యాహ్నం మడకశిర సమీపంలోని చీపులేటి వద్ద నిర్వహిస్తున్న శంఖారావం సభను విజయవంతం చేయాలని రాష్ట్ర వక్కలిగ సాధికార అధ్యక్షుడు వీఎం పాండురంగప్ప బుధవారం ప్రకటనలో కోరారు. మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.



జాబ్‌మేళాలో 78 మందికి నియామక పత్రాలు

హిందూపురం అర్బన్, మార్చి 6:
పట్టణ పరిధిలోని ఎస్ఎస్‌పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన జాబ్‌మేళాలో 78 మంది ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రగతి తెలియజేశారు. ఇన్నోసోర్స్, టాటా ఎలక్ట్రానిక్స్, అమెజాన్, ఎక్స్టన్ ఇన్ఫోకం కంపెనీలు నిర్వహించిన జాబ్‌మేళాకు 186 మంది హాజరు కాగా 78 మంది ఎంపికైనట్లు తెలిపారు. అయితే అందులో 50 మంది కళాశాల విద్యార్థులు కావడం విశేషమన్నారు. అర్హత సాధించిన వారికి నియామక పత్రాలు అందించారన్నారు. కార్యక్రమంలో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రతినిధులు తేజ్‌కుమార్‌రెడ్డి, స్వామి, గణేష్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశులు, శ్రీధర్, శ్రీలక్ష్మీ, సుబ్బరాయుడు, నాగార్జున, అప్సర, అమరేష్ తదితరులు ఉన్నారు.




















స్వాగతం-సుస్వాగతం
శంఖారావం
ప్రజల సమస్యలు తెలుసుకుంటూ- ప్రజలకు సుపరిపాలన
అందించడం కోసం మన ప్రియతమ నాయకులు
శ్రీ నారా లోకేష్ గారు తలపెట్టిన "శంఖారావం"
కార్యక్రమం విజయవంతం చేద్దాం రండి..!! "శంఖారావం"
కార్యక్రమానికి విచ్చేస్తున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి
నారా లోకేష్ గారికి స్వాగతం- సుస్వాగతం
మంగేష్
టీడీపీ నాయకులు
హిందూపురం
మక్బూల్ బాషా
టీడీపీ నాయకులు
హిందూపురం
చంద్రమోహన్
టీడీపీ నాయకులు
మీడియా కో ఆర్డినేటర్,
మోతుకపల్లి,
హిందూపురం
మద్దిపాటి వెంకటేశ
సీనియర్ టీడీపీ నాయకులు
5వ క్లస్టర్
శ్రీకంఠపురం
శ్రీ నందమూరి బాలకృష్ణ గారు
శాసనసభ్యులు,హిందూపురం
శ్రీ నారా లోకేష్ గారు
టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి


స్వాగతం- సుస్వాగతం
శంఖారావం
ప్రజల సమస్యలు తెలుసుకుంటూ- ప్రజలకు సుపరిపాలన అందించడం కోసం
మన ప్రియతమ నాయకులు శ్రీ నారా లోకేష్ గారు తలపెట్టిన "శంఖారావం"
కార్యక్రమం విజయవంతం చేద్దాం రండి..!!
"శంఖారావం" కార్యక్రమానికి విచ్చేస్తున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి
నారా లోకేష్ గారికి స్వాగతం- సుస్వాగతం
తేదీ:7-3-2024, గురువారం
మధ్యాహ్నం 3-00 గం॥లకు
మడకశిర వెళ్లే దారిలో టీడీపీ
కార్యలయం పక్కన
(తేజ కిరణ్ ప్లాస్టిక్ ఫ్యాక్టరి)
బహిరంగ సభకు టీడీపీ జనసేన నాయకులు
కార్యకర్తలు పార్టీ అభిమానులు అత్యధిక
సంఖ్యలో హాజరై సభను జయప్రదం
చేయాల్సిందిగా కోరుతున్నాము..
శ్రీమతి యస్.సవితమ్మ గారు
తెలుగుదేశం జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి
పెనుకొండ నియోజకవర్గం.
తెలుగుదేశం - జనసేన ఉమ్మడి పార్టీ
పెనుకొండ నియోజకవర్గము